ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 30.11.2025 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న అఖిల భారత పోలీసు డైరెక్టర్స్ జనరల్, ఇన్‌స్పెక్టర్స్ జనరల్ సమావేశం ఈ రోజు ముగుస్తుంది.

2. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ప్రభుత్వం ఈరోజు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

3. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. దేశ, విదేశాల ప్రజలతో తన ఆలోచనలను పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.

4. భారత్, దక్షిణాఫ్రికా మధ్య మూడు వన్డే మ్యాచ్ ల క్రికెట్ సిరీస్ లో భాగంగా ఈరోజు మొదటి మ్యాచ్ రాంచీలో ప్రారంభమవుతుంది.

---------------------------

**PM RAIPUR CONFERENCE**

ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న అఖిల భారత పోలీసు డైరెక్టర్ జనరల్స్, ఇన్‌స్పెక్టర్ జనరల్స్ సమావేశం ఈ రోజు ముగుస్తుంది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహిస్తున్నారు. రాయ్‌పూర్‌లో జరిగిన డీజీపీ-ఐజీపీ సమావేశంలో మొదటిరోజు దేశ భద్రతా వ్యవస్థలోని పలు అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఈ రంగంలో ఉత్తమ పద్ధతులు, ఆవిష్కరణలను పంచుకునేందుకు ఈ

సమావేశం ఒక గొప్ప వేదిక అని అన్నారు. మొన్న నవా రాయ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ప్రారంభమైన ఈ సమావేశం ఈరోజుతో ముగుస్తుంది. ఈ సమావేశానికి ప్రధానమంత్రితో పాటు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసు డైరెక్టర్ జనరల్స్, అలాగే కేంద్ర పోలీసు సంస్థల అధిపతులు హాజరవుతున్నారు.

**NSD**

------------------------------

**MORN.VP-VISIT KURUKSHETRA**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు హర్యానాలోని కురుక్షేత్రను సందర్శిస్తారు. కురుక్షేత్రలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 20వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. అనంతరం, అంతర్జాతీయ గీతా మహోత్సవం సందర్భంగా జరిగే అఖిల భారతీయ దేవస్థానం సమ్మేళనానికి కూడా ఉపరాష్ట్రపతి హాజరవుతారు.

**NSD**

------------------------------

**GOVT - ALL PARTY**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను సందర్భంగా ప్రభుత్వం ఈరోజు న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. శీతాకాల సమావేశాలు రేపు ప్రారంభమై డిసెంబర్ 19 వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు పార్లమెంటు ఉభయ సభల రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశమవుతారని మా ప్రతినిధి తెలియజేశారు. లోక్‌సభ, రాజ్యసభ సజావుగా సాగేలా అన్ని రాజకీయ పార్టీల మధ్య సహకారం, సమన్వయాన్ని పెంపొందించడం ఈ సమావేశం లక్ష్యం. ఈ సమావేశాల్లో, పార్లమెంటు 19 రోజుల పాటు 15 సమావేశాలు నిర్వహించనుంది.

**NSD**

------------------------------

**GUJ-JP NADDA**

భారత రాష్ట్రాల విలీనం తర్వాత సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ దేశ భవిష్యత్తు కోసం కన్న కలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నెరవేరుస్తున్నారని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా అన్నారు. నిన్న వడోదరలో సర్దార్@150 ఏక్తా పాదయాత్రలో భాగంగా నిర్వహించిన సర్దార్ గాథ కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా ప్రధానమంత్రి దేశాన్ని ఏకం చేశారని అన్నారు. కరమ్‌సద్ నుంచి కెవాడియా జాతీయ పాదయాత్ర నిన్న నాల్గవ రోజు వడోదర నగరంలోకి ప్రవేశించింది. కేవలం రెండేళ్లలో 562 రాచరిక రాష్ట్రాలను ఏకం చేయడంలో సర్దార్ పటేల్ సాధించిన అసాధారణ విజయాన్ని మంత్రి ఉద్ఘాటించారు. సర్దార్ పటేల్ సత్యం, జాతీయత కోసం తన జీవితాన్ని అంకితం చేశారని యువతకు గుర్తు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా మాట్లాడుతూ... ఈ కార్యక్రమం కేవలం ఒక పాదయాత్ర మాత్రమే కాదని, ఐక్యత సందేశాన్ని వ్యాప్తి చేసే సైద్ధాంతిక ప్రయాణం అని అన్నారు.

**NSD**

------------------------------

**INDIA- UNESCO**

2025- 29 కాలానికి భారత్ యునెస్కో కార్యనిర్వాహక బోర్డుకు తిరిగి ఎన్నికైంది. ఈ ఎన్నిక విద్య, సంస్కృతి, విజ్ఞానం, సమాచార ప్రసారంలో యునెస్కో ఆదేశం పట్ల, అంతర్జాతీయ సమాజాల విశ్వాసాన్ని, బహుపాక్షికత పట్ల మన దేశ దీర్ఘకాలిక నిబద్ధతను ప్రతిబింబిస్తుందని, యునెస్కోకు భారత శాశ్వత ప్రతినిధి బృందం సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొంది. తనపై భాగస్వామ్య దేశాల నమ్మకానికి భారత్ కృతజ్ఞతలు తెలిపింది. భవిష్యత్ లో యునెస్కోకు నిర్మాణాత్మకంగా సహకరించేందుకు తన అంకిత భావాన్ని పునరుద్ఘాటించింది.

**NSD**

------------------------------

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది

ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 128వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున:ప్రసారం అవుతుంది.

**NSD**

-------------------------------

**INDIA-IMO**

అంతర్జాతీయ సముద్ర సంస్థ కౌన్సిల్‌కు భారత్ తిరిగి ఎన్నికైంది. అంతర్జాతీయ సముద్ర వాణిజ్యంలో అత్యధిక ఆసక్తి గల 10 దేశాలున్న కేటగిరీ B లో భారత్ ఎన్నికైంది. మొన్న లండన్‌లోని 34వ IMO సమావేశంలో జరిగిన ఎన్నికలలో భారత్ అత్యధికంగా 154 ఓట్లను పొందింది. ఈ సందర్భంగా కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ... ఈ ఫలితం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సముద్ర వాణిజ్యంపై భారత్ ప్రభావాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. 2047 నాటికి అమృత్ కాల్ మారిటైమ్ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో ఈ విజయం ఒక మైలురాయి అని అధికారులు పేర్కొన్నారు.

**NSD**

-------------------------------

**REV MORN. CYCLONE DITWAH**

దిత్వా తుఫాను నైరుతి బంగాళాఖాతం, ఉత్తర శ్రీలంక, తమిళనాడు తీరాలలో గంటకు ఐదు కిలోమీటర్ల వేగంతో ఉత్తరం వైపుగా కదిలి, కరైకాల్ కు తూర్పున 80 కిలో మీటర్లు, వేదారణ్యానికి తూర్పు- ఈశాన్యంగా 100 కిలో మీటర్లు, పుదుచ్చేరికి దక్షిణ-ఆగ్నేయంగా 160 కిలో మీటర్లు, చెన్నైకి దక్షిణంగా 250 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. రాబోయే 24 గంటల్లో ఇది ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాలకు సమాంతరంగా ఉత్తరం వైపు కదులుతుందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

------------------------------

**VAISHNAW- CYCLONE MEASURES**

దిత్వా తుఫాను నేపథ్యంలో తమిళనాడులో రైల్వే సేవలకు అంతరాయం కలగకుండా, ప్రయాణికులు, తీర ప్రాంత ప్రజలకు భద్రత కల్పించేందుకు తీసుకున్న చర్యలను కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న సమీక్షించారు. దక్షిణ రైల్వే కు చెందిన బృందాలు, జనరల్ మేనేజర్ తో కలిసి ఈ చర్యలను సమీక్షించారు. రద్దు లేదా దారిమళ్లింపు కారణంగా అనిశ్చితిని ఎదుర్కొంటున్న ప్రయాణికుల సహాయార్థం ప్రత్యేక హెల్ప్‌లైన్‌లు, ప్రయాణీకుల సహాయ డెస్క్‌ల ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రజా భద్రతకు భారత రైల్వేలు కట్టుబడి ఉన్నాయని మంత్రి పునరుద్ఘాటించారు.

**NSD**

------------------------------

**JHARKHAND- CRICKET ODI**

భారత్, దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల IDFC ఫస్ట్ బ్యాంక్ వన్డే క్రికెట్ సిరీస్ ఈరోజు ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ రాంచీలోని JSCA అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో ఈ మధ్యాహ్నం ఒకటిన్నరకు ప్రారంభమౌతుంది. ఈ సందర్భంగా భారత జట్టు కెప్టెన్ KL రాహుల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మహేంద్ర సింగ్ ధోని సొంత పట్టణమైన రాంచీలో ఆడటం ఎప్పుడూ ప్రత్యేకమైనదని అంటూ... ఇటీవలి టెస్ట్ సిరీస్‌లలో ఎదురైన ఓటములను అధిగమించేందుకు, భారత జట్టు నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.

**BYTE – K L RAHUL**

**NSD**

------------------------------

**THAILAND FM INDIA VISIT**

థాయిలాండ్ విదేశాంగ మంత్రి సీహాసక్ ఫువాంగ్ కేట్ కియావ్ భారత్ లో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా నిన్న ఢిల్లీ చేరుకున్నారు. థాయ్ విదేశాంగ మంత్రి ఈరోజు ఢిల్లీలో అధికారిక కార్యక్రమాలను నిర్వహిస్తారని, అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మన విదేశాంగ

మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ తో సమావేశమై, ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రతినిధి బృందం పర్యటన ఎల్లుండి వరకు కొనసాగుతుంది. మన దేశంలో సీహాసక్ పర్యటనను మన విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్వాగతించారు. ఇది వ్యూహాత్మక భాగస్వామ్యం, శాశ్వత నాగరికత సంబంధాలను పటిష్టం చేసేందుకు ఒక సందర్భమని అన్నారు.

**NSD**

------------------------------

**DGCA UPGRADATION STATUS**

దేశంలో ప్రభావితమైన 338 విమానాలలో, 270 విమానాల సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ పూర్తయినట్లు పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ తెలిపింది. వీటిలో ఇండిగో, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాలు ఉన్నాయని, మిగతా 68 విమానాల అప్‌గ్రేడ్ త్వరలో పూర్తవుతుందని తెలిపింది.

**NSD**

------------------------------

**MK** **MP-I**

**30.11.2025**

**PM-DGP CONFERENCE**

The Conference of Directors General and Inspectors General of Police being held in Raipur will conclude today. Prime Minister Narendra Modi is chairing the conference. In a post on X, Mr Modi remarked that the first day of the conference witnessed extensive deliberations on different aspects of India’s security system.He underscored that this forum serves as a vital platform to share best practices and innovations in the field of national security. The conference is being held at the Indian Institute of Management in Nawa Raipur. The Prime Minister will also present the President’s Police Medal for Distinguished Service.

Union Home Minister Amit Shah, National Security Adviser Ajit Doval, the Union Minister of State for Home, Directors General of Police from various States and Union Territories, as well as heads of Central Police Organisations are attending the conference.

This year, the theme of the conference is Viksit Bharat: Security Dimensions. The deliberations are focusing on developing next-level security frameworks to safeguard citizens against new-age challenges. Detailed discussions are also being held on key national security issues, including Left-Wing Extremism, counter-terrorism, disaster management, women’s safety, and the use of forensic science and artificial intelligence in policing.

<><>Vikalp

**Shukla/RAIPUR/MAIL/0620HRS**

**JEETENDRA NP-I 29.11.2025**

**INDIA-IMO**

India has been re-elected to the Council of the International Maritime Organisation (IMO) in Category B, which includes 10 countries with the largest interest in international seaborne trade. India secured the highest number of votes in the category, receiving 154 out of 169 valid ballots cast during the November 28 elections at the 34th IMO Assembly in London.The Union Minister of Ports, Shipping and Waterways, Sarbananda Sonowal, described the outcome as a significant endorsement of India's growing global maritime influence.India's re-election comes soon after the successful hosting of India Maritime Week 2025, inaugurated by PM Narendra Modi, which drew participation from representatives of more than 100 countries and showcased India's evolving maritime capabilities. Officials described the achievement as a milestone in advancing the Amrit Kaal Maritime Vision 2047 a long-term blueprint to transform India into a globally competitive maritime hub.

**ANI/0115HRS**

**MK MP-I 30.11.2025**

**REV MORN. CYCLONE DITWAH**

**The Cyclonic Storm Ditwah over southwest Bay of Bengal and adjoining north Sri Lanka & Tamil Nadu coasts moved nearly northwards with the speed of five-kilometer per hour during past 6 hours and lay centered over the same region, about 80 km east of Karaikal, 100 km east-northeast of Vedaranniyam , 160 km**

**south-southeast of Puducherry and 250 km south of Chennai. It is very likely to move nearly northwards parallel to North Tamil Nadu-Puducherry coasts during the next 24 hours. While moving northwards the cyclonic storm will be centered over southwest Bay of Bengal within a minimum distance 50 km and 25 km from the Tamil Nadu-Puducherry coastline by morning and evening of today.**

According to the update from the Regional Met department, RED ALERT has been given to Cuddalore, Nagapattinam. Moderate rain has been predicted in 12 coastal districts including Chennai, and Kanchipuram and widespread light to moderate rains at other districts of the State.

Meanwhile, light to moderate rainfall will occur in at most places with heavy to very heavy at a few places and extremely heavy rainfall at isolated places of Coastal Andhra Pradesh and Yanam and Rayalaseema today.

The Ministry of Home Affairs has said that the officials are in constant touch with Coast Guard and authorities at the State and Union Territory. The Union Home Secretary reviewed the preparedness with the Chief Secretaries of Tamilnadu , Puducherry, Telangana and Andhra Pradesh and directed them to maintain high alertness and coordination. The Coast Guard has deployed three ships and one aircraft off the Tamilnadu Coast and advised small vessels to return to the harbour .

The Regional Operations Centre of the Coast Guard are broadcasting weather warnings in local languages. 14 Disaster Response teams have been kept on standby to act in case of emergency. Ten additional NDRF teams have been airlifted to Chennai from Pune and Vadodara .

**<><><>JOY/IMD/CB/544HRS**

**MK MP-I 30.11.2025**

**MORN.VP-VISIT KURUKSHETRA**

Vice-President C. P. Radhakrishnan will visit Kurukshetra in Haryana today. During the visit, Mr Radhakrishnan will attend the 20th Convocation of the National Institute of Technology, Kurukshetra as a Chief Guest. He will also attend the Akhil Bhartiya Devsthanam Sammelan which is being

held on the sidelines of the International Gita Mahotsav.

**<><><>**
**AKSHIT/cb/0507HRS**

**MK MP-I**
**30.11.2025**
**DGCA UPGRADATION STATUS**

The Directorate General of Civil Aviation (DGCA) has said that software upgrade has been completed in 270 out of 338 affected aircraft in the country. These include aircraft of Indigo, Air India and Air India Express. The upgradation in 68 remaining aircraft will be completed soon. The software upgradation is being done after the Directorate ordered an immediate halt to flights operated by the Airbus A320 family until airlines complete mandatory safety modifications.

The sweeping move covers the Airbus A318, A319, A320 and A321 fleet and required operators to ground aircraft until prescribed checks and fixes are completed. In a notification, the DGCA has instructed operators to update their compliance records accordingly.It said, no aircraft should continues in service without meeting the required safety standards.

**<><>ANAND/BHANU/0445HRS**

**MK MP-I**
**30.11.2025**
**GOVT-ALL PARTY**

The Government has convened an all-party meeting in New Delhi today ahead of the Winter Session of Parliament. The winter Session will begin tomorrow and will continue till 19th of December. More from correspondent:

**(V/C- AMAN ENG-HIN-NSD PROD.)**

***Parliamentary Affairs Minister Kiren Rijiju will meet the floor leaders of political parties of both the Houses of Parliament. The meeting aims to foster cooperation and coordination among all political parties to ensure the smooth and productive functioning of Lok Sabha and Rajya Sabha. During the session, several important legislations are scheduled to be taken up for discussion***

***<u>and passage. Some of the bills which are likely to be taken up are the Atomic Energy Bill 2025, the Insurance Laws (Amendement) Bill, the Higher Education Commission of India Bill 2025 and the National Highways (Amendement) Bill. During the Session, Parliament is set to have 15 sittings across 19 days. With Anand Kumar, Aman Yadav, Akashvani News, Delhi</u>***

**<><>Anand/Aman/0336HRS**

**MK MP-I**
**30.11.2025**
**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani today at 11 AM. It will be the 128th episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**<><>SUPARNA/cb/0334HRS**

**JEETENDRA NP-I 29.11.2025**
**THAILAND FM INDIA VISIT**

Thailand Foreign Affairs Minister Sihasak Phuangketkeow has landed in Delhi on his first official four-day visit tonight. His visit will continue till December 2. According to a Ministry of External Affairs (MEA) release, the Thai Foreign Minister will hold official engagements in the capital tomorrow. On Monday, Sihasak Phuangketkeow will meet his counterpart, External Affairs Minister S Jaishankar, at Hyderabad House for bilateral discussions. The delegation will depart from India on December 2. India and Thailand have historically enjoyed warm and cordial relations. In contemporary times, diplomatic relations between the two countries were established in 1947, and both sides celebrated the 75th anniversary of the establishment of diplomatic ties in 2022.

**ANI/0211HRS**

**JEETENDRA:BHUVNESH NP-I**
**29.11.2025**
**VAISHNAW- CYCLONE MEASURES**

In wake of Cyclone Ditwah bearing down on Tamil Nadu, Union Minister for Railways, Ashwini Vaishnaw today reviewed preparedness measures to ensure minimum disruption to rail services and ensure safety for passengers and coastal populations. He reviewed measures with General Manager and teams of Southern Railways. The Minister emphasised establishment of dedicated helplines and passenger-assistance desks to support travellers facing uncertainties due to cancellations or rerouting. Mr Vaishnaw also reaffirmed the commitment of Indian Railways to public safety. He has instructed concerned officials to ensure activation of War Rooms at divisional, Zonal and Railway board level to monitor the situation and remain alert for any extreme situation. The Minister also asked railway officials to coordinate with civil-administration authorities and proactively communicate with passengers until normalcy is restored.

**<><>DRISHTI/ANAND/2327HRS**

**GAURAV : CR EP-I 29.11.2025**
**GUJ-JP NADDA**

Union Health Minister J. P. Nadda today stated that Prime Minister Narendra Modi is fulfilling the dream that Sardar Patel had for the future of India after the merger of the Indian states. Mr. Nadda affirmed that by abolishing Article 370 of the Constitution, the Prime Minister has truly united the country.

The Minister was addressing the Sardar gatha programme organised as part of Sardar@150 Ekta Padyatra in Vadodara. The Karamsad to Kevadiya National Padyatra entered Vadodara city today on the fourth day.

Mr. Nadda highlighted Sardar Patel’s extraordinary achievement of unifying 562 princely states in just two years. The Minister also reminded the youth that Sardar Patel's life was dedicated to the search for truth and nationalism.

Union Minister Dr. Mansukh Mandaviya emphasized that this event is not just a foot march, but an ideological journey that spreads the message of unity. Dr. Mandaviya informed that over 1,500 one-day padyatras were

organized nationwide. During the event, sportsmen were also honored. Union Minister Piyush Goyal also took part in the yatra today.

**APARNA KHUND/AHMEDABAD/MAIL/1958**

**GAURAV EP-1**
**29/11/2025**
**INDIA- UNESCO**

India has been re-elected to the UNESCO Executive Board for the 2025-29 term. The Permanent Delegation of India to UNESCO in a social media post said that this re-election reflects the international community’s confidence in India’s longstanding commitment to multilateralism and to UNESCO’s mandate across education, culture, science, communication and information. It added that India's continued presence on the Executive Board underscores growing global support for its vision of inclusive, human-centric development and for strengthening cooperation among nations. India has thanked all partner countries for their trust and reaffirmed its dedication to contributing constructively to UNESCO’s work in the years ahead.

**<><> Anand 1955 HRS**

**GAURAV : CR EP-II 29.11.2025**
**JHARKHAND- CRICKET ODI**

The three-match IDFC First Bank ODI cricket series between India and South Africa begins tomorrow. The first match will be played at the JSCA International Cricket Stadium in Ranchi to begin from 1:30 PM. Indian team captain KL Rahul said in a press conference that playing in Ranchi has always been special, being the home town of former Indian cricket team captain Mahendra Singh Dhoni. He added that the city has a great cricket fan base. Further Rahul said the Indian team is constantly working to overcome every challenge and the recent losses in Test series.

**(Sound Byte - KL Rahul (from Videos shared on NSD WhatsApp group)**

**SHILPI/ RANCHI/ MAIL/ 1952**